కథ

# అమవాస్య రాత్రి

◆ ముద్దా రమణమూర్తి ◆

## ఆ ఆఫీసులో అరుణ స్టెనోగానూ, నాగరాజు ఆఫీసుకు మేనేజర్ గానూ పనిచేస్తున్నారు.

అరుణ మంచి అందగత్తె.

నాగరాజు మంచి అందగాడే కాకుండా గంభీరంగా వుంటూ బాగా చదువుకున్నాడు కూడా.

అంతేకాదు. ఆగర్భ శ్రీమంతుడి ఏకైక కుమారుడు నాగరాజు.

అతి గారాబంగా కాలు కింద పెడితే కందిపోతాడేమోనన్నంత సుకుమారంగా పెంచాడు తండ్రి.

మామూలుగా ప్రతి ఉత్తరాన్ని అరుణకి డిక్టేట్ చేస్తాడు. తాను మళ్ళీ చదువుతాడు.

సంతకం పెట్టాక ఆఫీస్‌బాయ్ వాటిని పోస్ట్ చేస్తాడు.

ఆరోజు కూడా నాగరాజు డిక్టేటు చేస్తున్నాడు

తలవంచుకుని అరుణ లెటర్ వ్రాస్తున్నది. తన పైట ఎప్పుడు జారిందో ఆమె గమనించలేదు నాగరాజు వాటిని చూస్తూ మతి పోగొట్టుకుంటున్నాడు. ఆమె బంతులు నిగనిగలాడుతుంటే అతను ఉత్తేజితుడయ్యి ఆమె మీద కోరిక పెట్టుకొని లొంగదీసుకుంటే ఎలా ఉంటుందని ఆలోచనలో పడ్డాడు.

అన్నీ ముందే తెలుసుకుని రెడీగా వున్న అరుణ కిక్కురుమనలేదు. ఎందుకంటే నాగరాజు ఆగర్భ శ్రీమంతుడు. తాను తొందరపడితే డబ్బుకు లొబడినట్లుంటుంది.

అందుకే తను ముందు తొందరపడలేదు.

తాను సిద్దపడింది కనుకనే పైటను తానుగా జారవిడిచింది. తను అతన్ని ప్రేమించుతున్నానని చెప్పలేక ఇలా అడ్డదారిన వెళ్ళే ప్రయత్నంలో భాగంగా పైట వదిలింది చూసుకో అన్నట్లు.

◆ ◆ ◆

**తాను సిద్ధపడింది కనుకనే తానుగా పైటను జార విడిచింది.**

◆ ◆ ◆

అవసరమయితే అతనే అడుగుతాడు అప్పుడు చూసుకోవచ్చుగదా అనుకుంది.

అయినా నాగరాజు లొట్టలేసుకుని చూస్తున్నా అరుణ మాత్రం బిగువుగా బెట్టు సరిగా వుండిపోయింది.

ఒకరోజు సాయంకాలం—

ఆఫీసు టైం అయిపోయింది. మిగిలిన ఉద్యోగులంతా ఇళ్ళకు వెళ్ళిపోయారు.

నాగరాజు అరుణని తన రూమ్‌కు రమ్మన్నాడు.

"ఏమిటి" అంది అరుణ.

"కొంచెం పనుంది కూర్చో" అన్నాడు నాగరాజు.

తలవంచుకుని కూర్చుంది అరుణ.

"అరుణ నిన్ను నేను గాఢంగా ప్రేమిస్తున్నాను నీకేమయినా అభ్యంతరమా?" జంకుతూ నెమ్మదిగా అడిగాడు.

ఆమె కూడా భయపడుతూనే చాలా నెమ్మదిగా తన అంగీకారాన్ని తెలిపి సిగ్గుతోనూ బిడియంతోనూ బయటకు పారిపోయింది.

ఇక ఆ రోజు నాగరాజుకు తన మొహం చూపించలేక ఇంటికి వెళ్ళిపోయింది.

మరుసటి రోజు సాయంకాలం.

ఇద్దరూ కలిసారు. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం లేదు. ఇద్దరూ పరమానందంగా ఉన్నారు

ఇద్దరూ కలిసి హోటల్ — పార్కు, బీచ్, సినిమా అన్నీ తిరిగేస్తూ వాళ్ళ సహోద్యోగుల కంటపడ్డారు జంటగా.

"ఊహూ! ఈ ప్రదేశాలన్నీ మనకు కలసిరాలేదు. రేపటి నుండి సాయంకాలం ఏడుగంటల తరువాత సముద్రపు ఒడ్డున వున్న పడవల చాటుకు పోయి కల్సుకుని మాట్లాడుకోవటం మంచిది అన్నాడు నాగరాజు.

ప్రతిరోజూ అరుణ తన ఆలస్యానికి విధవ తల్లికి ఏదో కారణం చెబుతూ వస్తున్నది.

చాలా రోజులు పడవల చాటున కల్సుకుంటున్న అరుణ ఒక రోజున వివాహానికి పట్టుబట్టింది.

వచ్చే ఆదివారం మధ్యాహ్నం మూడుగంటలకు పెళ్ళి చూపులకు వస్తానని మాటిచ్చాడు నాగరాజు.

రెక్కలు లేకుండా ఆకాశంలోకి ఎగిరిపోయినట్లయింది అరుణ పరిస్థితి.

శుక్రవారం పగలు రెండు గంటలకు ఒక స్నేహితుడి బలవంతం మీద అతనితో కలిసి ఓ ఇంగ్లీషు చిత్రం చూడటానికి వెళ్ళాడు.

బ్లూ ఫిలిం అందులో చేర్చబడింది. ఎంతో పచ్చి పచ్చిగా వుంది శృంగారం. కుర్చీలో ఇరుకుగా కూర్చో లేక నాగరాజు అటు ఇటూ కదిలాడు.

చిత్రం పూర్తి కాగానే స్నేహితుడ్ని వదిలించుకొని స్వీట్స్ — పువ్వులు తీసుకుని అర్జెంటుగా సముద్రపొద్దుకు వెళ్ళిపోయాడు.

బాగా దగాదగా మండుతున్న పొయ్యిమీద వెన్న పాత్ర పెడితే ఎలా కరుగుతుందో అలా కరిగి సలసలా కాగుతున్నాడు నాగరాజు.

ఎలాగో వీలుచూసుకొని బీచ్‌కి చేరింది అరుణ. ఇద్దరి శరీరాలు సలసల కాగిపోతున్నాయి. నాగరాజు యువరక్తం వేడెక్కి సెగలు గక్కుతోంది.

పొంగి పొరలుతున్న ఉద్రేకాన్ని ఎంతో శ్రమతో

## కథ

అణచుకుని స్వీట్ ని ఆమె చేతికిచ్చి పూలచెందును తలలో పెట్టిన నాగరాజు తన ఆశను, ఆవేశాన్ని ప్రస్తుత తన పరిస్థితిని అరుణకి చెప్పి తన కోరిక మేరకు సహకరించమన్నాడు. బతిమిలాడాడు. కోరిక తీర్చమన్నాడు.

అతని మాటలకు కంగారుపడిన అరుణ వివాహం అయ్యేవరకూ ఎటువంటి పనులూ వద్దంది. వివాహం అయ్యాక నీ ఇష్టం. ఈ శరీరం నీది అంది.

అయినా నాగరాజు వదిలేలా లేదు. బలవంతం చేశాడు. బెదిరింపు ధోరణిలో మాట్లాడాడు. తను చెప్పినట్లు వింటే ఒక నెలరోజులలో మెడలో తాళి కడతానన్నాడు. ఒట్టేశాడు.




అరుణ ఆలోచిస్తోంది. అతనిలో పట్టుదల పెరుగుతోంది.

అరుణ తన బట్టలను ఒకసారి చూసుకుంది. జంకుతూ—

"ఈ రోజు వదిలేయ్. ఇవ్వాళ వైట్ డ్రస్ లో వచ్చాను. రేపు వేరే డ్రస్సులో వస్తాను అవి పాడయినా ఫర్వాలేదు. నన్ను నమ్ము. ఈరోజు మాత్రం వద్దు. ఎందుకంటే తెల్లబట్టలు పాడయి మా అమ్మకు అనుమానం వస్తుంది అంటూ నాగరాజుని ఒక కంటితో మైకంగా, కసిగా చూసింది.

ఆ చూపులకు అతను కరిగిపోయాడు. సరే అరుణ. ఫస్ట్ టైమ్ కనుక వదిలేస్తున్నాను. రేపు సరిగ్గా ఎనిమిది గంటలకు ఇదే చోటకురా. ఆలస్యం చేయకు అన్నాడు.

ఎందుకంటే అంత అర్థం చేసుకోలేని మూర్ఖుడు కాదు నాగరాజు. అర్థం చేసుకున్నాడు కనుక అంగీకరించాడు. అందుకు ఆమె కూడా సరేనని ఒప్పుకుంది. ఇద్దరూ విడిపోయారు.

మరుసటి రోజు సాయంకాలం ఆరోజు శని వారం. ఆఫీసు ముగిసింది. సరిగ్గా రాత్రి ఎనిమిది గంటలకు అంత అమావాస్య చీకటయినా తడుముకుంటూ వెతుక్కుంటూ నాగరాజు చెప్పిన టైంకు పడవ చాటుకు వెళ్ళి నిలబడింది అరుణ.

చటుక్కున ఆమెను పట్టుకుని ఎత్తుకుని పడవలో పడేశాడు. "ఏమిటి రాజా, ఏమిటి తొందర కొంచెం ఆగు" సన్నటి గొంతుతో అంది అరుణ.

"హుష్" అంటూ తన పనిలో నిమగ్నమై పోయాడు. చాలా మూర్ఖంగా ప్రవర్తిస్తున్నాడు.

పర్వతం విరిగి మీద పడినట్లుగా వుంది పరిస్థితి ఆ భరువుకు తట్టుకోలేక పోతున్నది అరుణ.

మూలుగుతోంది... సుఖం, ఆందోళన కలిసి పోయిందామెకు. ఉస్స్... ఉస్స్ అంటూనే అతను వేగం పెంచుతున్నాడు.

ఆమె బాధతో — నెప్పితో గిలగిలలాడిపోతున్నది. పనులన్నీ పూర్తి చేసుకుని చటుక్కున పడవలోంచి బయటకు వచ్చేశాడు. బయలుదేరుతున్నాడు.

"రాజా! నాగరాజు ఏమిటి నన్ను ఒంటరిగా వదిలేసి వెళ్ళిపోతున్నావ్" అంటూ హీన స్వరంతో పిలిచింది అరుణ.

అరుణ లేవబోయింది కానీ లేవలేకపోయింది.

"అరుణ — అరుణ! నువ్వెక్కడున్నావ్ అరుణ. నేను ఏడున్నరకల్లా ఇక్కడికి వచ్చేశాను. ఎవడో ఒక దొంగ రాస్కెల్ నన్ను కట్టిపడేసి నా పర్సును, మెడలో చైన్ లాక్కుని వెళ్ళిపోయాడు కట్లు అన్నీ విప్పుకొని వచ్చేసరికి కొంచెం లేటయింది. సారీ అరుణా!" అన్నాడు అసలు నాగరాజు.

అరుణ — అరుణ అంటూ అరుస్తూనే వున్నాడు నాగరాజు.

రాజా — నాగరాజా అంటూ అరుణ అరిచింది

అరుణని సమీపించాడు నాగరాజు.

తన్మయత్వంతో లాలనగా గట్టిగా కౌగిలించుకుంది. స్పర్శలో తేడా వచ్చింది.

రాజా! ఇందాకట్నుంచీ నీవు... అంది. "నేను కాదు... ఆ దొంగ రాస్కెల్ గాడు కట్టిపడేశాడు నన్ను" అన్నాడు నాగరాజు.

అంతే!

అచేతనురాలై అలాగే వాలిపోయింది అరుణ. ◆